www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 6 ఆగస్టు 2024 | 5 | కాకినాడ



సత్యదేవుని 134 జయంతి వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి 134వ ఆవిర్భావ వేడుకలు ప్రారంభం అయ్యాయి. సోమవారం వేకువజామున రత్నగిరిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. యంత్రాలయం వద్ద ఉన్న అనివేటి మండపంలో శివార్చన, సూర్య నమస్కారం, మండపారాధన వంటి వైదిక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా దాత లలిత బ్రాండ్ అధినేత మట్టే సత్యప్రసాద్ దంపతులు వజ్ర కిరీటం అందించారు. ఈ కిరీటాన్ని మంగళవారం జరిగే జయంతి రోజున ప్రధాన ఆలయంలో అమ్మవారికి అలంకరిస్తారు. దాత సహకారంతో అందించిన ధ్వజస్తంభంపైనా, చుట్టూ బంగారు చాపడంతో చేసిన విష్ణు చక్రం, తొడుగు అలంకరణ చేస్తారని దేవస్థానం ప్రధాన అర్చకులు కోట సుబ్రహ్మణ్యం తెలిపారు.

కదం తొక్కిన స్కీం వర్కర్లు

- వేధింపులు, తొలగింపులపై నిరసన గళం
- కలెక్టరేట్ వద్ద ధర్నా, ప్రదర్శన
- తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలి
- సిఐటియు నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కూటమి నేతల వేధింపులు, అక్రమ తొలగింపులను నిరశిస్తూ సోమవారం కాకినాడలో వందలాది మంది స్కీమ్ వర్కర్లు కదం తొక్కారు. కలెక్టరేట్ వద్ద నిరసనకు దిగారు. అధికార పార్టీ కార్యకర్తల అరాచకాలపై నినదించారు. కారణం లేకుండానే మమ్మల్ని అక్రమంగా తొలగిస్తున్నారంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తూ కలక్టరేట్ నుంచి జ్యోతిబాపూలే విగ్రహం వరకు ప్రదర్శన చేశారు. అనంతరం ధర్నా నిర్వహించి అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రంను అందించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ కారణాలతో తొలగించిన వారిని బేషరతుగా విధులలోకి చేర్చుకోవాలని కోరారు.

ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా సిఐటియు అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ, ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగా భవాని మాట్లాడుతూ మాట్లాడారు. తుని, కోటనందూరు, జగ్గంపేట, కాజులూరు, యు.కొత్తపల్లి, తాళ్లరేవు, కాకినాడ రూరల్ మండలాల్లో చిరుద్యోగులైన మధ్యాహ్న భోజన కార్మికులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, వెలుగు యనిమేటర్లను రాజీనామాలు చేయాలని కూటమి నాయకులు రాజకీయ వత్తిడిని తెస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కూటమి నేతలు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి నేడు అధికారంలోకి రాగానే ఉద్యోగులను తొలగిస్తూ జగన్ అడుగు జాడల్లోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులను మార్చడానికి రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, ఎంఎల్‌ఎ పదవి ముగియగానే రూ.50 వేలు పెన్షన్ ఇచ్చినట్లుగా, ఉద్యోగులకు కూడా రూ.25 వేలు పెన్షన్ ఇస్తే రాజీనామాలు చేయడానికి మేము సిద్ధమేనని తెలిపారు. రాజకీయ వేధింపులపై స్థానిక ఎంఎల్‌ఎలను కలుస్తుంటే పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు కార్యకర్తల ద్వారానే మేము గెలిచామని చెప్పుకోవడం ప్రజా తీర్పును అవహేళన చేయడమేనన్నారు. స్థానిక కూటమి నాయకులను కట్టడి చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధపడతామని వారు హెచ్చరించారు. ఉన్నత విద్యాసంస్థల వైస్ ఛాన్సలర్లు, ఐఎఎస్, ఐపిఎస్, ఇతర పోలీసు ఉన్నత అధికారులకు సైతం ఈ రాజకీయ వేధింపులు తప్పడంలేదని, ఇలాగే కూటమి నేతల వైఖరి కొనసాగితే ప్రజల్లో వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. తక్షణం రాజకీయ కారణాలతో తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మాలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, తొట్టిపూడి రాజా, నక్కెళ్ల శ్రీను, అంగన్‌వాడీ సంఘం నాయకులు దాడి బేబి, రమణమ్మ, జ్యోతి, ఆశా సంఘం నాయకులు భారతి, పద్మావతి, మొదలి దేవి, విమల, భార్గవి, మాలకా నాగలక్ష్మి, వేణి, విఒఎ సంఘం జిల్లా కోశాధికారి మేరీ, మధ్యాహ్న భోజన సంఘం నాయకులు వాసంశెట్టి కుమారి, మంగ, కొప్పిశెట్టి కుమారి, శానిటేషన్ వర్కర్ భూలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.



కాకినాడలో నిరసన ప్రదర్శన చేస్తున్న స్కీమ్ వర్కర్లు



మున్సిపల్ కార్మికుల సమస్యలపై కమిషనర్ భావనతో చర్చిస్తున్న సిఐటియు నాయకుడు వీరబాబు

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో వివిధ విభాగాల్లో సేవలు అందిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నగర కో-కన్వీనర్ పలివెల వీరబాబు కోరారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కమిషనర్ భావనకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 డిసెంబర్ - 2024 జనవరి మధ్యలో చేపట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మె సమయంలో అధికారులు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయడంతో కొన్ని సమస్యల పరిష్కారం అయ్యాయని అన్నారు. 3 నెలలకు ఒకసారి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తే క్షేత్ర స్థాయిలో కార్మకుల సమస్యలు, పని పరిస్థితులు తెలుసుకుని పరిష్కారం చేసే వీలుంటుందన్నారు. కాకినాడ నగరంలో శానిటేషన్ వర్కర్స్, డ్రైవర్స్‌కు ఆదివారం పూర్తిగా సెలవు అమలు చేయాలని, సమ్మెకాల జీతాలు, పండుగ అలవెన్సు ఇప్పించాలని కోరారు. స్పెషల్ శానిటేషన్ వర్కర్స్, టాయిలెట్ క్లీనర్స్‌కు నెలల తరబడి ఉన్న వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో థర్డ్ పార్టీ కాంట్రాక్టు విధానం రద్దు చేసి, ఆయా విభాగాల్లో కార్మికులకు వికాస ఏజెన్సీ ద్వారా జీతాలు చెల్లించాలని కోరారు. క్లాప్ వాహన డ్రైవర్స్ సమస్యలు, మరణించిన కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకం, బెనిఫిట్స్, పెరుగుతున్న పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, కాంట్రాక్టు కార్మికులకు కూడా యూనిఫాం, బట్టలు, సబ్బులు, నూనె, చెప్పులు, టవల్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని, తమ పరిధిలో లేని సమస్యలు సిడిఎంఎ కు తెలియ చేస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకట రమణ, నాయకులు వై.పవన్‌కుమార్, డి.వెంకటేష్, మల్లీశ్వరరావు, నరేష్ కుమార్, సురేష్, అనీల్ కుమార్, విజయ్ కుమార్, రాం ప్రసాద్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెద్దాపురం

విశాఖపట్నంలో అమరపిని శ్రీనివాసరావు మెమోరియల్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పెద్దాపురం విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. కటా, కుమ్మేటి, టీం కటా విభాగాల్లో దుంగల పూజిత సూర్య శ్రీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు అనేకమంది ఈ పోటీల్లో పాల్గొని పలు పతకాలను సాధించారు. కుమెతే సీనియర్స్ బాలికల విభాగంలో వై.సూర్యకళ పసిడి పతకం, జి.శ్రీ లక్ష్మి కాంస్యం, బాలురు విభాగంలో యోగేశ్వర్ రజతం సాధించారని పూజిత సూర్యశ్రీ తెలిపారు. జూనియర్స్ విభాగంలో డి.నిఖిల రజితం, యు.కీర్తి కాంస్యం, బాలుర భాగంలో పి.లోకేష్ పసిడి, కె.విరాజ్ కాంస్యం, ఐ.రోహిత్ పసిడి, ,వై.కార్తీక్ కాంస్యం పథకాలు సాధించారన్నారు. అలాగే సబ్ జూనియర్స్ విభాగంలో వి.లతిక పసిడి, యు.సాహితీ కాంస్యం, బాలుర విభాగంలో ఎస్.నితీష్ కాంస్యం, పి.పూర్ణభాస్కర్ కాంస్యంపతకాలు సాధించారన్నారు.



పతకాలతో పెద్దాపురం విద్యార్థులు

సమస్యలను సత్వరం పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

డయల్ యువర్ కమిషనర్, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కమిషనర్ భావన ఆదేశించారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, యుపిఎ విభాగాలకు సంబంధించి 15 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలను విన్నవించారు. అనంతరం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి ఆమె అర్జీలను స్వీకరించారు. పింఛన్లు మంజూరు, శానిటేషన్, ఇంజినీరింగ్ విభాగాలకు సంబంధించి వివిధ అంశాలపై అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దరఖాస్తుకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ పి.సత్య కుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఇ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పధ్వీచరణ్, డిసిపి హరిదాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టివి.శిరిల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తాళ్లరేవు

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి) నూతన కమిటీ సమన్వయంతో పనిచేయాలని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. సోమవారం స్థానిక సిహెచ్‌సిలో ఎంపిపి రాయుడు సునీత అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లుగా ఎంపికైన రోళ్ళ చక్రవర్తి, అత్తిలి బాబురావు, కావూరి సరోజినీదేవి సమన్వయంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కావలసిన సౌకర్యాల కల్పనకు ఛైర్మన్‌గా పూర్తి స్థాయిలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవలకాలంలో మందనక్క తణుకు రాజు కుక్కకాటుతో రాబిస్ వ్యాక్సిన్ వేయించుకున్న ఫలితం లేకుండా పోయిందని, అందుకే తను మృతి చెందాడని, సిహెచ్‌సిలో వ్యాక్సిన్‌ను సక్రమంగా ఇవ్వలేదని కాకినాడ ప్రభుత్వ వైద్యులు వెల్లడించారని అన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ సిహెచ్‌సి. వైద్యుల మధ్య విభేదాలు వీధికెక్కాయని, కులాల కుమ్ములాటలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, టేకుమూడి లక్ష్మణ రావు, మందాల గంగ సూర్యనారాయణ, వాడ్రేవు వీరబాబు, రాయుడు గంగాధర్ పాల్గొన్నారు.



కమిటీ సభ్యులను సత్కరిస్తున్న ఎంఎల్ఎ దాట్ల

తల్లిపాల వారోత్సవంలో సామూహిక సీమంతాలు



పెదపూడిలో గర్భిణులకు సామూహిక సీమంతాలు



సామర్లకోటలో గర్భిణులకు సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి - పెదపూడి, సామర్లకోట

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం పెద్దపూడి మండలంలోని పుట్టకొండలో సామూహిక సీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ ముర్రు పాలతో బిడ్డకు సంపూర్ణ పోషకాలు అందుతాయాన్నారు. పిహెచ్‌సి డాక్టర్ శిరీష తల్లులు తీసుకోవాల్సిన ఆహారం, పాలిచ్చే పద్ధతులు, బాలింతలు తల్లి పాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం, తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు రోగనిరోధక శక్తిని ఏవిధంగా పెంపుదల చేస్తుందనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ పద్మావతి, రాజేశ్వరి, దుర్గాదేవి, డి.నారాయణరావు, ఎఎన్ఎం శరణ్య, మాజీ ఎంపిటిసి కేత సత్యనారయణ పాల్గొన్నారు. అలాగే సామర్లకోట మండలం మాధవపట్నంలో సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఉషా, పీడీ ప్రవీణ, నోడల్ అధికారి వై.లక్ష్మి, సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.వెంకటేష్, వి.వెంకట రమణ, స్వర్ణలత, ఛైల్డ్ ప్రొటక్షన్ పిఒ విజయ, సూపర్ వైజర్లు వీరలక్ష్మి, నిర్మల, చంద్రకళ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం, తాళ్లరేవు

ఏలేశ్వరం పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా ఎన్.రామలింగేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన తుని నుంచి బదిలీపై ఏలేశ్వరం వచ్చారు. ప్రస్తుతం ఏలేశ్వరం ఎస్ఐ కిషోర్ బాబు కిర్లంపూడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో కఠినంగా వ్యవహరిస్తానన్నారు. హ్యూమన్ ట్రాఫికింగ్, మాదకద్రవ్యాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే కోరంగి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పి.సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ మెరైన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ బదిలీపై ఇక్కడకు వచ్చారు. కోరంగి ఎస్ఐగా పనిచేసిన రవికుమార్ ఒక కేసులో ఇటీవల సస్పెండ్ కావడం విధితమే. ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజును ఎస్ఐ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.



ఎన్.రామలింగేశ్వరరావు



పి.సత్యనారాయణ

గుంతల రోడ్డు పరిశీలన

.ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి నుంచి సింగరంపాలెం గ్రామం వెళ్లే రహదారిని ఆర్ అండ్ బి అధికారులు సోమవారం పరిశీలించారు. రోడ్డంతా గుంతలుగా మారడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో ఆర్ అండ్ బి డిఇ గణేశ్వరరావు, ఎఇ వెంకటేశ్వరరావు జాతీయ రహదారి నుంచి సుమారు కిలోమీటర్ మేర వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరమ్మతులకు సంబంధించి నివేదికను రూపొందించి అధికారులకు అందచేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో మరమ్మతులు చేపట్టడమా? లేక నూతన రోడ్డును వేయడమా? అనేది చేస్తామని అన్నారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు వెంపాటి రాజు, బొల్లంరెడ్డి రామకృష్ణ, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, మాసిన బాబురావు పాల్గొన్నారు.



రోడ్డును కొలతలు వేస్తున్న ఆర్ అండ్ బి అధికారులు

అన్నార్తుల కోసమే అన్న క్యాంటీన్

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని అన్నార్తులను ఆదుకోవడానికే అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశామని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహం వద్ద దాతల సహకా రంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను రద్దు చేసిందని, దానికి నిరసనగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలోని అన్న క్యాంటీన్లు నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకూ నాయకులు, దాతల సహకారంతో అన్న క్యాంటీన్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు అడప వెంకటరావు, కేబుల్ రంగా, ఇంజనీర్ నారాయణరావు, టిడిపి నాయకులు మారిశెట్టి భద్రం, బద్ది సురేష్, పాలిశెట్టి సతీష్, పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతి రైతు పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలో పలు ప్రాంతాల్లో ఈ-పంట గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట నమోదు చేసుకోవడం ద్వారా ద్వారా పంట రుణం, వడ్డీ లేని రుణాలు, పంటల బీమా, పంట నష్టపరిహారం, మద్దతు ధరకు ధాన్యం కోలుగోలు ఇతర సౌకర్యాలు లభిస్తాయన్నారు. ప్రతి రైతు మినీ రైతు సేవా కేంద్రానికి వెళ్లి పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, స్థానిక నాయకులు, వ్యవసాయ, ఉద్యానవన, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




గ్రామ సభలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ ఎఒ జ్యోతి

విద్యార్థికి మొక్క బహూకరణ

ప్రజాశక్తి - కరప

గురజనాపల్లి హైస్కూల్‌కు చెందిన ఒక విద్యార్థి పుట్టిన రోజును పురష్కరించుకుని పాఠశాల హెచ్ఎం ఎ.సాయిమోహన్‌కు ఆ విద్యార్థి ఒక మొక్కను బహూకరించారు. ఇటీవలే ఉపాధ్యాయుడు ఐ.ప్రసాదరావు తన సొంత నిధులతో కొన్ని మొక్కలు పాఠశాలకు అందచేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎకో క్లబ్స్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలోనే తన పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలకు మొక్కను ఇచ్చి ఆ విద్యార్థిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు

కార్టూ'నిజం'



ఎక్కువగా మాట్లాడితే నాలుక చీరేస్తాం

దాడి చేసిన వారిపై చర్యల కోసం ఆందోళన



ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్‌సిలు

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పెద్దబ్రహ్మదేవంలో దళిత యువకుడిని విద్యుత్ స్తంభానికి కట్టి దాడి చేసిన కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేయాలని ఆందోళన జరిగింది. సోమవారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులు, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు తహశీల్దార్, పోలీస్‌స్టేషన్ పెద్దఎత్తున నిరసనకు దిగారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కొండేపూడి శ్యాంబాబు మాట్లాడుతూ ఘటన జరిగి 62 గంటలు గడిచిన నేటికి అజయ్‌ను హింసించిన వారిని పోలీసులు అరెస్టు చేయక పోవడం దారుణమన్నారు. తక్షణమే దోషులను అరెస్టు చేయాలని, లేని పక్షంలో కలెక్టర్, ఎస్‌పి కార్యాలయాల వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ అంకబాబు మాట్లాడుతూ ఈ కేసుపై డిఎస్‌పి దర్యాప్తు చేస్తున్నా రని, అనంతరం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

లింగ నిర్ధారణ చట్టం ఉల్లంఘిస్తే చర్యలు



సమావేశంలో మాటాడుతున్న ఆర్‌డిఒ సీతారామారావు

ప్రజాశక్తి - పెద్దాపురం

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ జె.సీతారామారావు హెచ్చరించారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టంపై జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్త్రీ, పురుష జనాభాలో వ్యత్యాసం పెరిగి మహిళల సంఖ్య తగ్గితే సమాజంలో అనేక సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలయ్యేందుకు అధికారులు ఎప్పటికప్పుడు స్కానింగ్ సెంటర్లను తనిఖీలు చేయాలన్నారు. డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పి.సరిత డివిజన్ పరిధిలో లింగ నిర్ధారణ చట్టం అమలుపై నిర్వహిస్తున్న కార్యక్రమాలు, స్కానింగ్ సెంటర్ల తనిఖీలను వివరించారు. కమిటీ సభ్యులు న్యాయవాది కందుల వెంకటచలం, ఎన్‌జిఒ సభ్యులు పళ్ళ వాసవి, డాక్టర్ ఎల్.అనూషరాయ్, డాక్టర్ పి.సత్యవంశీ, డాక్టర్ ఎన్.నిహారిక పాల్గొన్నారు.

కమిషనర్లు మారుతున్నా ఫలితం లేదు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నగర పాలక సంస్థకు కమిషనర్లు మారుతున్నా బోట్ క్లబ్ అభివృద్ధి చెందడం లేదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు సోమవారం పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. గత రెండేళ్లుగా బోట్ క్లబ్ పార్కులో సమస్యలను గాలికి వదిలేశారని అన్నారు. పార్కును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని కమిషనర్లు పార్కును సందర్శించి హామీలు ఇవ్వడం అనేది పరిపాటిగా మారిందన్నారు. గత కమిషనర్ పార్కును సందర్శించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ అయినా పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

తాళం వేసే నాథుడే కరువు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని నాగులపల్లి పంచాయతీ కార్యాలయానికి తాళం వేసే నాథుడే కరువయ్యాడు. పంచాయతీకి గుమస్తా లేకపోవడంతో కార్యాలయం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పంచాయతీ కార్యాలయ సిబ్బంది కార్యకలాపాలు జరుగుతున్నాయి. అయితే చీకటి పడితే ఆ కార్యాలయంలో మందుబాబులు చేరి మద్యాన్ని సేవిస్తున్నారు. గేటుకు తాళం వేసే వారు లేకపోవడంతో కుక్కలు, ఇతర పశువులు ఇక్కడే సేదదీరుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి గుమస్తాను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

యువతి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గండేపల్లి

యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. గతనెల 22వ తేదీన మండలంలోని యల్లమిల్లి గ్రామానికి చెందిన తవిటికి మానస అమలాపురంలో పరీక్ష రాయడానికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. అప్పటి నుంచి తిరిగి ఇంటికి రాలేదని, ఆమె ఆచూకీ కోసం ఎంతగా వెతికినా కన్పించలేకపోవడంతో స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఆ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

కట్నం వేధింపులపై కేసు

ప్రజాశక్తి - చాగల్లు

అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్తపై భార్య ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. గత 20 ఏళ్ల క్రితం బ్రాహ్మణ గూడెం గ్రామానికి చెందిన చౌదరి అంకంనాయుడుతో చౌదరి ఆరుద్ర ఇచ్చి వివాహం చేశారు. అప్పటి నుంచి తన అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని, అలాగే తన భర్త అంకం నాయుడు చెడు అలవాట్లకు బానిసై తనను వేధిస్తున్నట్లు ఆరుద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆరుద్రకు 13 సంవత్సరాల కుమారుడు ఉన్నట్లు ఆయన తెలిపారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఇఒ

దంతాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - పెదపూడి

దంతాల సంరక్షణపై అందరు అవగాహన పెంచుకుని జాగ్రత్తలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎంఇఒ-2 సివివి.సత్యనారాయణ అన్నారు. పెదపూడి, కైకవోలు, కరకుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆరో తరగతి విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కాకినాడ అధ్యక్షుడు డాక్టర్ కోరా నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. చిన్న వయస్సులోనే దంతాల సంరక్షణపై వైద్యుల సూచనలు సలహాలు పాటించి దంతాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెదపూడి, కైకవోలు హెచ్ఎంలు కె. సత్యనారాయణ, హితకారిణి సమాజం మాజీ డైరెక్టర్ వుంద్రు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

మత్స్యకారులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి - యానాం

యానాం మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు అవగాహన నిర్వహించారు. సోమవారం స్థానిక మత్స్యకార గ్రామాలైన సావిత్రి నగర్, గిరియంపేట గ్రామాల్లో పిఎంఎంఎస్‌వై పథకం కింద మత్స్యకారుల నైపుణ్య అభివృద్ధి శిక్షణలో భాగంగా బోట్ ఇంజిన్ లోపాన్ని సరిదిద్దడం, వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి పాల్గొని మాట్లాడారు. మత్స్యశాఖ అధికారి డి గొంతెయ్య మాట్లాడుతూ మూడు రోజులపాటు ఈ శిక్షణలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన సిఐఎఫ్ఎన్ఇటి అధికారులు వివిఎల్. పూజార్, హరనాథ్, అర్జున్, ఆయా గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.

7న తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట వాటర్ వర్క్స్‌లో నిర్వహణ, ఫిల్టర్ బెడ్స్ మరమ్మతులు పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 7వ తేదీ సాయంత్రం కనకాలపేట, గణపతి నగర్, యుకెవి నగర్, భీమ్ నగర్, పెద్దిరెడ్డి గార్డెన్స్, కోన గార్డెన్స్, ఫ్రాన్స్ తిప్ప ఏరియాలలో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజా పనుల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు కాళ్ళ నాగరాజు సోమవారం ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని కోరారు. నీటిని వృధా చేయరాదని సూచించారు.

'దోని గంగమ్మ' కథకు నగదు బహుమతి

ప్రజాశక్తి - యానాం

తటవర్తి భారతి స్మారక ప్రపంచ స్థాయి కథల పోటీలో యానాంకు చెందిన కథకుడు రత్నాకర్ పెనుమాక రాసిన కథ రూ.10 వేలు నగదు బహుమతికి ఎంపికైంది. ఇటీవల నిర్వహించిన ఈ కథా పోటీలకు కథా రచయితగా రాణిస్తున్న రత్నాకర్ పెనుమాక 'దోని గంగమ్మ' అనే కథను పంపించారు. ఈ మేరకు తన కథ నగదు బహుమతికి ఎంపికైనట్లు కథల పోటీల నిర్వాహకులు నుంచి సమాచారం అందినట్లు రత్నాకర్ సోమవారం తెలిపారు. ఈ పోటీలకు ప్రొఫెసర్ సి.హెచ్.సుశీలమ్మ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఈ పోటీలో రత్నాకర్‌తోపాటు పలువురు కథకులు ఆయా స్థాయిల్లో నగదు బహుమతులకు ఎంపికయ్యారు. రత్నాకర్ త్వరలో నిర్వహించే సభలో బహుమతిని అందించి, సత్కరించనున్నారు. ఇప్పటికే ఒక కథా సంపుటి వెలవరించిన రత్నాకర్ కథకుడుగా గతంలో కూడా పలు అవార్డులు, బహుమతులు పొందారు. కథా రచనలో అత్యంత ప్రతిభ కనబరుస్తున్న రత్నాకర్‌కు పలువురు అభినందనలు తెలిపారు.



గుంతలతో రెవెన్యూ కార్యాలయ ఆవరణ

'రెవెన్యూ' ముంగిట నీటి గుంతలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల రెవెన్యూ కార్యాలయం ముంగిట నీటి గుంతలతో అటు అధికారులు, సిబ్బంది, ఇటు ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. రెవెన్యూ కార్యాలయం కాంప్లెక్స్‌లో సబ్ ట్రెజరీ, ఎస్‌సి డివిజన్, హౌసింగ్, ఐసిడిఎస్, డ్వామా, స్త్రీశక్తి కార్యాలయాలు ఉన్నాయి. ప్రతీరోజు ఆయా కార్యాలయాలకు మండలంలోని 23 గ్రామాల నుంచి వందలాదిగా ప్రజలు వచ్చి వెళ్లే పరిస్థితి ఉందికీ కార్యాలయాల ముంగిట చెరువులను తలపించేలా గుంతలు ఉండటంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే నీటి గుంతలకు మర్మతులు చేపట్టేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి - సామర్లకోట

జడ్‌పి పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని నెస్లే ఇండియా కార్పొరేట్ ఎఫైర్స్ మేనేజర్ వసీమ్ అహ్మద్ అన్నారు. సోమవారం నెస్లే ఇండియ సిఆర్‌సి నిధులతో నిర్మించిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం యు.మీనా మాధురి మాట్లాడుతూ పాఠశాలలో 550 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలతోపాటు, కాలేజీ విద్యార్థులకు మరో యూనిట్ మరుగుదొడ్డిని ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఆయన మాట్లాడుతూ తమ సంస్థ సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.5 లక్షల విలువ చేసే మూడు మరుగుదొడ్ల యూనిట్స్‌ను నిర్మించామని తెలిపారు. మరో యూనిట్‌కు అవసరమైన నిధులను వెచ్చించేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే పాఠశాల క్రీడాప్రాంగణాన్ని గ్రీనరీగా చేసేందుకు కొంత ఆర్థిక సాయాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో



మరుగు దొడ్ల ప్రారంభం కార్యక్రమంలో దాతలు, విద్యార్థులు,

ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి. పుల్లయ్య, వార్డు కౌన్సిలర్ పాలిక కుసుమ, టిడిపి వార్డు ఇన్‌ఛార్జ్ దాట్ల శ్రీనివాసరావు, జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుంకవల్లికి ఎంఎల్ఎ జ్యోతుల పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని యల్లమిల్లి గ్రామానికి సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పరామర్శించారు. సోమవారం జగ్గంపేటలో జరిగిన అన్న క్యాంటీన్ కార్యక్రమంలో పాల్గొని సుంకవల్లి తన స్వగ్రామానికి వెళ్లే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో ఆయనను జగ్గంపేటలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఎ ఆసుపత్రికి చేరుకుని ఆయనను పరామర్శించారు. మెరుగైన వైద్య అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారిశెట్టి భద్రం, ముంద్రు ఎర్రబాబు, మండపాక అప్పన్నదొర, మాదిరెడ్డి



సుంకవల్లిని ఆసుపత్రిలో పరామర్శిస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల

కృష్ణార్జున, మద్దిపూడి వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల

ప్రజావసరాలను తీర్చడమే బాధ్యత

ప్రజాశక్తి - కిర్లంపూడి

ప్రజల అవసరాలను తీర్చడం నా బాధ్యత అని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. మండలంలోని సోమవరం గ్రామంలో సోమవారం గొల్లల గుంట రింగ్ రోడ్ మీదుగా వెళ్లే నూతన బస్సు సర్వీసును ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలను తీర్చడంలో భాగంగానే ఈ నూతన బస్సు సర్వీస్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సర్వీసు వల్ల సోమవరం, ఇరిపాక, మామిడాడ, నరేంద్ర పట్నం, కాండ్రేగుల, గొల్లలగుంట, గుర్రంపాలెం, జగ్గంపేట మీదుగా కాకినాడకు వెళ్లే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఈబస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొత్త రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతాం

ప్రజాశక్తి - గండేపల్లి

మల్లేపల్లి నుంచి ఎన్‌టిరాజాపురం వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో దానిస్థానే కొత్త రోడ్డును నిర్మిస్తామని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ తెలిపారు. సోమవారం ధ్వంసం అయిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు అంశాన్ని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి కొత్త రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని అన్నారు. ఈ పర్యటనలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి సింగలూరి రామ్‌దీపు, పితాని వీరబాబు, బత్తుల వెంకట రమణ,హరీష్, బలిరెడ్డి గణేష్ పాల్గొన్నారు.



కౌలు రైతు కార్డును అందిస్తున్న బాబి

కౌలుదారు కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

పి.మల్లవరం పంచాయతీ పరిధి లోని పలువురు కౌలు రైతులకు రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి దూళిపూడి వెంకటరమణ గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ, యంపిటిసి సభ్యులు నాగేంద్ర ప్రసాద్, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గుత్తుల వెంకటరమణ, నిమ్మకాయల మూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కిర్లంపూడి ఎస్ఐగా సతీష్ నియామకం

ప్రజాశక్తి - కిర్లంపూడి

స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐగా జి .సతీష్‌ను సాధారణ బదిలీల్లో నియమితులయ్యారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న షేక్ జబీర్‌ను విఆర్‌కు పంపించారు. ఏలేశ్వరంలో ఎస్ఐగా పనిచేసిన సతీష్ కిర్లంపూడి ఎస్ఐగా ఒకటి, రెండు రోజుల్లోనే బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది.



మస్టర్ రికార్డును పరిశీలిస్తున్న కమిషనర్

విధులకు గైర్హాజరైతే చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ భావన హెచ్చరించారు. సోమవారం తెల్లవారుజామున ఆమె పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా నగరంలోని ఐదో సర్కిల్ పరిధిలోని మస్తరను పరిశీలించారు. అనంతరం ఏటిమొగ వెహికల్ యార్డ్, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఏటిమొగ వెహికల్ యార్డుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఎంహెచ్ఒ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జంగారెడ్డిగూడెం వారి కోర్టు నందు
O.S. NO. 201/2022

Between:
పెనుమాక @ ముప్పిడి సత్య వేధ సమత ...వాది
మరియు
పెనుమాక సంస్కార్ & మరి కొందరు ...ప్రతివాదులు

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన శ్రీమతి జాలాది సంస్కృతి విజయ చిట్టితల్లి కి రిజిస్టర్ పోస్ట్ మరియు కోర్టు వారి ద్వారా సమన్లు అమలు కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు సబ్స్టిట్యూట్ సర్వీస్ ద్వారా **ది. 30-08-2024వ తేదీన వాయిదా అయి ఉన్నదని ఆరోజు ఉదయం 10.30 గంటలకు,** శ్రీమతి జాలాది సంస్కృతి విజయ చిట్టితల్లి W/o జాలాది బాపూజీ వయస్సు, 41 సంవత్సరాలు, హిందూ, మహిళా, అటెండర్, కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా హార్లిక్స్ ఫ్యాక్టరీ, బొమ్మూరు గ్రామం రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా, అనువారు స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని శ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జంగారెడ్డిగూడెం వారి కోర్టు నందు హాజరు కావలసి ఉన్నదని, అలా కాని పక్షమున మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

ఎస్.కాశీ విశ్వేశ్వరరావు
న్యాయవాది, నిడదవోలు
సెల్ : 8978554125

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 741/2023
A.S.S.R. 2447/2022

బిట్వీన్:
కన్నూరి బంగారయ్య @ బాబురావు (died) మరియు ఒకరు **-పిటిషనర్స్/ అప్పిలెంట్స్**
మరియు
కన్నూరి నాగేశ్వరరావు (died) మరియు ఇతరులు **-రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్స్**

To:
R-2: సింహాద్రి సత్యనారాయణ, S/o. సూర్యనారాయణ, 83 సం॥లు, AP IICEES D.No. 58, Near Bhavani Costing, రమణయ్యపేట, కాకినాడ (JCJ Limits)
R-3: సింహాద్రి జగన్నాధరావు, S/o. నారాయణమూర్తి, 65 సం॥లు, చింతపల్లి గ్రామం, చింతపల్లి మండలం.
R-8: కొల్లి అచ్యుతాంబ, W/o. మహేష్, 53 సం॥లు, గృహిణి, గ్రంధంవారి వీధి, తుని పట్టణం
R-10: కన్నూరి లీలావతి, D/o. నాగేశ్వరరావు, 43 సం॥లు, గృహిణి, గ్రంధివారి వీధి, తుని పట్టణం.
R-11: కన్నూరి వెంకట రామకృష్ణ, S/o. బంగారయ్య, 53 సం॥లు, ప్రైవేటు ఉద్యోగి, డో.నెం. 10-5-2, రామారావుపేట, కాకినాడ.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 12-8-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
దల్లి శ్రీనివాసరావు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9247396782

ఘనంగా వరహాలయ్యపేట సంబరం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని మరిడమ్మ జాతర సందర్భంగా వరహాలయ్య పేటలో సోమవారం సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంబరంలో ఏర్పాటుచేసిన గరగల నృత్యాలు, కాళికా నృత్యాలు, జానపద కళారూపాలు, విద్యుత్ దీపాలంకరణతో బండ్ల వేసాలు యాత్రికులను ఆకట్టుకున్నాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రవికుమార్, ఎస్ఐ సురేష్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేవారు. సంబరాన్ని కమిటీ సభ్యులు బైలపూడి సత్యనారాయణ, దాసరి రమేష్ కుమార్, బొడ్డు సూర్యప్రకాష్, బండారు వీరభద్రరావు, కొల్లి ప్రకాష్, బైలపూడి ప్రకాష్, కొల్లి పోతురాజు పర్యవేక్షించారు.

వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

పల్లెల్లో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని, వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడు గుర్రపు కొత్తియ్య కోరారు. సోమవారం ఆర్‌డిఒకు ఆయన వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలు ప్రాంతాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తూ ప్రజలపై దాడి చేస్తున్నాయని ఆయన ఆవేదన చెందారు. ఈ క్రమంలో పలువురు గాయాల బారిన పడి ఆసుపత్రి



వినతిపత్రం ఇస్తున్న కొత్తియ్య

పాలవుతున్నారన్నారు. ఆయన వెంట బిఎస్‌పి నేతలు కాండ్రేగుల గంగరాజు, నెల్లి మహేష్, విజ్జేశ్వరపు మునీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత

ప్రజాశక్తి-అమలాపురం

వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు సంబంధించి నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ఎంపికైన అభ్యర్థులకు సోమవారం జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి నియామక పత్రాలు అందజేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా ఎంపికైన వీరందరూ వారం రోజుల లోపు ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని జాయింట్ కలెక్టర్ వారికి తెలిపారు.

అమెజాన్‌లో ఉద్యోగాలకు జాబ్ మేళా

ప్రజాశక్తి-అమలాపురం

ప్రముఖ కంపెనీ అమెజాన్‌లో పనిచేసేందుకు ఈ నెల 08న ఉదయం 10:30 గంటలను జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వసంతలక్ష్మి తెలిపారు. ఈ కంపెనీలో రూ.18 వేల వరకు వేతనం ఇస్తారని తెలిపారు. 10వ తరగతి ఆపై చదివిన వారు అర్హులని చెప్పారు. ఆసక్తి గల పురుషులు, మహిళలు తమ సర్టిఫికెట్లు, బయోడేటా జిరాక్స్ కాపీలతో అమలాపురంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో హాజరవ్వాలని తెలిపారు. వివరాల కోసం 8121838392నెంబరులో సంప్రదించాలని తెలిపారు.

పోలీసు గ్రీవెన్స్‌కు 21 ఫిర్యాదులు

ప్రజాశక్తి-అమలాపురం

పోలీసు గ్రీవెన్స్‌కు సోమవారం 21 ఫిర్యాదు అందినట్టు జిల్లా అదనపు ఎస్‌పి ఎస్.ఖాదర్ బాషా తెలిపారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు.

ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన రామచంద్రపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
OS 386/16 :: IA 327/23

Between:
సత్తి విజయభారతి, భర్త. వేణుగోపాలకృష్ణరెడ్డి, ఆదర్శనగర్, డో.నెం. 3-23-2/2 రాజమండ్రి
మరియు
సత్తి ఉమామహేశ్వరరెడ్డి వగైరా .. రెస్పాడెంటు
To:
సత్తి ఉమామహేశ్వరరెడ్డి తండ్రి. లేటు ఆదిరెడ్డి, C/o. ఇలపర్తి వెంకటేశ్వరరావు 8వ వార్డు, డోరు. నెం.89/1, బాలజ్యోతి కాన్వెంట్ ప్రక్కన, కొంకుదురు-బిక్కవోలు మండలం. తూర్పుగోదావరి జిల్లా

పై నెంబరు దావాలో క్రింద పేర్కొన్న షెడ్యూల్స్ మీకు లోగడ గల 1/3వ వంతు అనిరిధ్ధపు భాగంపై ఫైనల్ డిక్రీ జారీ చేయుట పై ఏ ఆక్షేపణాలున్న ది.12-09-2024 సం.రం. తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు స్వయముగా గానీ, లాయర్ గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణాలున్న తెలియచేసుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానము చేయు దురానీ తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

షెడ్యూల్స్

1వ అయిటం : తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం, బిక్కవోలు సబ్రిజ్‌స్ట్రార్ ఆఫీసు కొంకుదురు గ్రామంలో సర్వే నెంబరు 313-2 లో పురా య 1-55 సెంట్లు లో తూర్పు వైపు య 0-77 1/2 సెంట్లు భూమికి సరిహద్దులు:
తూర్పు : చిన్న మంగయ్యమ్మ గారి భూమి, పడమర: సత్తిరామారెడ్డి, వరలక్ష్మి గార్ల భూమి, ఉత్తరం : శ్రీ శ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానం వారి భూమి, దక్షిణం : కొవ్వూరి సావిత్రి గారి భూమి
సమస్త యాజిమెంటు హక్కులు, నీటివనరులు, ఫలవృక్షములు పై ఆస్తుల్లో లోగడ మీకు గల 1/3వ అనిర్ధపు భాగం వారికి చెందే నిర్ణయం.
2వ అయిటం : తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం, బిక్కవోలు సబ్ డిజిస్ట్రార్ వారి ఆఫీసులో కొంకుదురు గ్రామంలో సర్వేనెంబరు 100-2 లో పురాయ 1-20 సెంట్లు లో ఉత్తరం వైపు య 0-60 సెంట్లు భూమికి సరిహద్దులు.
తూర్పు : సత్తి ఆదిరెడ్డి గారి భూమి పడమర: కొవ్వూరి వీర్రెడ్డి గారి భూమి ఉత్తరం: సబ్బెళ్ళ మంగయ్యమ్మ గారి భూమి, దక్షిణం : సత్తి సుబ్బారెడ్డి గారి భూమి, సమస్త యాజిమెంటు హక్కులు, నీటివనరులు, ఫలవృక్షములు పై ఆస్తుల్లో మీకు లోగడ గల 1/3వ అని పుభాగం వారికి చెందే నిర్ణయం.
3వ అయిటం: తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం, బిక్కవోలు సబ్ డిజిస్ట్రార్ వారి ఆఫీసులో కొంకుదురు గ్రామంలో సర్వేనెంబరు 99-1 లో పురా య 1-46 సెంట్లు లో య 0-63 సెంట్లు భూమికి సరిహద్దులు.
తూర్పు : కొవ్వూరి ఆదిరెడ్డి గారి భూమి, పడమర: సత్తి ఆదిరెడ్డి గారి భూమి, ఉత్తరం : తేతలి సత్యనారాయణరెడ్డిగారి భూమి, దక్షిణం : సత్తి సూర్యనారాయణరెడ్డిగారి భూమి
సమస్త యాజిమెంటు హక్కులు, నీటివనరులు, ఫలవృక్షములు పై ఆస్తుల్లో మీకు లోగడ గల 1/3వ అనిర్ధపు భాగం వారికి చెందే నిర్ణయం.

రామచంద్రపురం — కె.వి.సుబ్బారెడ్డి
తేది : 26-07-2024 — పిటిషనర్ తరుపు న్యాయవాది,సెల్:9949035905



శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి వారి దేవస్థానం
అన్నవరం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533 406
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన టెండరు నోటీసు

No. F2/495236/2024, — **Dt: 05-08-2024**

శ్రీ స్వామి వారి దేవస్థానము నందు ఈక్రింది పనులు కొరకు ఈ-టెండర్ కోరబడుచున్నది.

1) రత్నగిరి మరియు సత్యగిరి కొండల పైన ఉన్న హరి హర సదనము, విష్ణు సదనము, శివ సదనము, ప్రకాష్ సదన్, ఓల్డ్ మరియు న్యూ, సెంటెనరీ కాటేజీల పై కప్పుల యందు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయుటకు గాను ఆఫ్ లైను ద్వారా షీల్డ్ కొటేషన్లు సేకరించి అంచనాలు తయారు చేయుట గురించి. 2) అధిశంకర మార్గ్, హరి హర మార్గ్, వన దుర్గా ఆలయము ముందు భాగములో రెయిన్ వాటర్ ఇంజెక్షన్ వెల్స్ ఏర్పాటు చేయుటకు గాను ఆఫ్ లైను ద్వారా సీల్డ్ కొటేషన్లు సేకరించి అంచనాలు తయారు చేయుట గురించి పై రెండు పనులకు 7 దినములలో సీల్డ్ కొటేషన్లు ఈ కార్యాలయమునకు సమర్పించవలసిందిగా కోరడమైనది. 3) కొండ పై వివిధ ప్రదేశముల యందు గల లిఫ్టులు రెండు సంవత్సర కాలపరిమితికి ఏ.ఎం.సి. పనులు చేయుటకు (రెండవ పిలుపు) ఈ - ప్రొక్యూరుమెంట్ ద్వారా టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు.

మిగిలిన వివరముల కొరకు http://www.tender.apeprocurement.gov.in/ లో చూడవచ్చును. వివరముల కొరకు Phone No: 7013315589 & 9550958080 లను సంప్రదించవచ్చును.

K.RAMA CHANDRA MOHAN
Additional Commissioner and Executive Officer

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No. 404 / 2021

Between:
State Bank of India, Personal Banking Branch, Kakinada through its Stressed Assets Resolution Centre (SARC) at Kakinada, rep by its Asset General Manager, Kakinada ...Plaintiff
and
Lakkimsetti Veera Venkata Satya Prasanna Lakshmi, alias Komarapuri Veera Venkata Satya Prasanna Lakshmi ...Defendant

Defendant:
Lakkimsetti Veera Venkata Satya Prasanna Lakshmi, alias Komarapuri Veera Venkata Satya Prasanna Lakshmi, W/o. Ganapathi Rao, aged 42 years, Employee ID No.0381294 (working in State Audit Department), R/o. D.No.5-74, Electrical Office Street, Pratap Nagar, Kakinada - 533 004

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**19-08-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది. **(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

K.V.S. RAMANAMURTHY
Advocate, D.No.7-8-12, Ramaraopeta Kakinada, Cell: 9848502492

ORIGINAL PASSPORT LOST

MARY MANI AMBATI, W/o. SARAT BABU AMBATI, resident of D.No. 13-13-9/1, Syamalamba gudi veedhi, Kotilingalapeta, Rajamahendravaram Urban was lost the **Original Passport bearing No: B0642619** issued by the Passport authority at Visakhapatnam **on 01-08-2024 at 11 A.M.** while I was going to take colour xerox copy of my Original Passport at Xerox Centre, Devi Chowk, Rajamahendravaram. If anybody found the same, please intimate the same immediately to me.

MARY MANI AMBATI
Cell: 99082 35462

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింటు **మొహమ్మద్ ఆయేష షరీఫ్,** భర్త: **మొహమ్మద్ హుస్సేన్ షరీఫ్,** డోర్ నెం. 81-28-7, జె.ఎన్.రోడ్డు, స్టేట్‌బ్యాంకు కాలనీ-2, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా వారి తల్లి గారి పేరున గల (లేటు) మొహమ్మద్ విజయబేగం పేరున గల ఎబిసి లేఅవుట్ 4 - కోలమూరు **ఒరిజినల్ దస్తావేజులు** నెం. **(1) 1209/2007, R.S. No. 702/3, ప్లాట్ నెం.20, (2) 1633/2007, ప్లాట్** నెం. 24 నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులు ది. 28-7-2024వ తేదీన నా క్లయింటు సుమారు ఉదయం 10.30 ని॥లకు తన ఇంటి నుండి కోటిపల్లి బస్టాండ్ సెంటర్‌కి వెళ్ళుచుండగా కోటిపల్లి బస్టాండ్ వద్ద పడిపోయివి. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

దాసరి రాంబాబు, అడ్వకేట్, నోటరీ
డో.నెం. 45-23-13/ఎ. ఇందిర నగర్
తాడితోట, రాజమండ్రి, సెల్: 9440205153

ప్రకటన





కీ॥శే॥లు శ్రీమతి మారిశెట్టి నాగరత్నం, W/o. నారాయణమూర్తి (లేటు)
కీ॥శే॥లు మారిశెట్టి నారాయణమూర్తి, S/o. వెంకన్న (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, గొల్లవిల్లి గ్రామ కాపురస్తులు జిన్నూరి శ్రీనివాసరావు, S/o. శేషగిరిరావు గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా అమ్మమ్మ **నాగరత్నం** గొల్లవిల్లి గ్రామంలో మా ఇంటి వద్ద 01-05-1994 సం॥రంలోను, నా తాత నారాయణమూర్తి మా ఇంటి వద్ద 11-11-1993 సం॥రంలో మరణించారు. వీరి ఇరువురి మరణం గ్రామపంచాయతీలో నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: జిన్నూరి శ్రీనివాసరావు
S/o. శేషగిరిరావు, డోర్ నెం. 3-118, గొల్లవిల్లి గ్రామం, ఉప్పలగుప్తం మండలం, సెల్: 9177251777

<u>ప్రకటన</u>
మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)
I.A.No.1703 of 2024 in O.S.No.57 of 2023

Rudra Techno Feeds Rep by its Managing Partner, R.Sridhar Varma ...Plaintiff
And
1.Chitturi Prakash Rao
2.Dhoga Venkata Ramana
3.Sri Durga Agencies, Rep by its Partners, Chitturi Prakash Rao and Dhoga Venkat Ramana ...Defendants

2వ ప్రతివాది: Dhoga Venkat Ramana, S/o.D.Bhaskar Rao, D.No.5-2-142, Kudupudi Rama Swamy Vari veedhi, Opp. Durga Vijaya Ark Welding Shop, Sriramapuram, Amalapuram, E.G.Dist., A.P.533201.
3వ ప్రతివాది: Sri Durga Agencies, Rep by its Partners, Chitturi Prakash Rao and Bhoga Venkat Ramana, D.No.6-4-27/A, Mahipala Street, Amalapuram, E.G.Dist., A.P.533201.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన దోగా వెంకట రమణ మరియు 3వ ప్రతివాది శ్రీదుర్గ ఏజెన్సీస్ వారు శ్రీయుత శ్రీకోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టర్ పోస్టు ద్వారాను సమనులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అని దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం ది.**02-09-2024** తేదికి వాయిదా అయి వున్నది. కావున ప్రతివాదులు అయిన దోగ వెంకటరమణ మరియు శ్రీదుర్గ ఏజెన్సీస్ వారు ది.**02-09-2024** ఉదయం 10.30 ని॥లకు తమ అభ్యంతరములు స్వయంగా గాని తమ అడ్వకేట్ గారి ద్వారా కాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేనియెడల సదరు ప్రతివాదులు అయిన దోగా వెంకట రమణ మరియు శ్రీదుర్గ ఏజెన్సీస్ వారు పరోక్షమున తీర్మానించబడును. అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

అల్లూరి శివాజీ రాజు
తేది:03-08-2024 — అడ్వకేట్, భీమవరం.
భీమవరం — సెల్ : 9440221139